నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జనగామ

గురువారం 19 అక్టోబర్ 2023 | THURSDAY, OCTOBER 19, 2023 | JANAGAON | పేజీలు PAGES : 12

ప్రజా ఆశీర్వాద సభ సక్సెస్‌తో బీఆర్ఎస్ పార్టీ ప్రచారంలో దూసుకెళ్తున్నది. ఎన్నికల షెడ్యూల్ విడుదల కాకముందు నుంచే గులాబీ పార్టీ అభ్యర్థులు మండల, గ్రామ స్థాయిలో సభలు, ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, తొమ్మిదన్నరేళ్లలో సాధించిన ప్రగతిని వివరించారు. ఇప్పటికే ఒక విడుత ప్రజల్లోకి వెళ్లి క్షేత్రస్థాయిలో కలుసుకుని ప్రచారాన్ని ప్రారంభించారు. రెండు రోజుల క్రితం జనగామలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ హాజరై భవిష్యత్ ప్రణాళికను వివరించడంతో ప్రజలు జేజేలు పలికారు. చేర్యాల రెవెన్యూ డివిజన్, జనగామకు నర్సింగ్, పారా మెడికల్ కాలేజీలు సహా ఐటీ, ఇండస్ట్రియల్ కారిడార్లు వస్తాయని సీఎం కేసీఆర్ శుభవార్తలు వినిపించడంతో ప్రజలు హర్షాతిరేకం వ్యక్తం చేస్తున్నారు. జనగామ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి, పాలకుర్తి నుంచి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి బరిలో నిలిచి తమదైన శైలిలో ప్రజల వద్దకెళ్లి ప్రచారం చేస్తున్నారు.

*-జనగామ, అక్టోబర్ 18 (నమస్తేతెలంగాణ)*




# కారు జోరు..

- అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ అభ్యర్థులకు అస్త్రాలు
- ఎన్నికల ప్రచారంలో జెట్ స్పీడ్‌తోదూసుకుపోతున్న గులాబీ పార్టీ
- విపక్ష పార్టీలకు ఖరారుకాని అభ్యర్థుల
- చేర్యాలకు రెవెన్యూ డివిజన్, జనగామకు ఐటీ, ఇండస్ట్రియల్ కారిడార్‌పై సీఎం హామీ.. ప్రజా ఆశీర్వాద సభ సక్సెస్‌తో శ్రేణుల్లో నయా జోష్

2

**జిల్లాలో విపక్షాలు బేజారు..**



తరిగొప్పుల మండలం అంకుషాపూర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా ఎన్నికల ప్రచారం

# ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా

- ఈ ఎన్నికల్లో ప్రజలు కారు గుర్తుకు ఓటేసి హ్యాట్రిక్ చేకూర్చాలి
- బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- తరిగొప్పుల మండలంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం
- తొలుత యశ్వంతాపూర్‌లోని పోచమ్మ తల్లి ఆలయంలో పూజలు
- హాజరైన ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

8

**దేశానికే ఆదర్శంగా సీఎం కేసీఆర్ పాలన**

సమైక్య పాలనలో అభివృద్ధిలో వెనుకబడిన తెలంగాణను ఉద్యమనేత, సీఎం కేసీఆర్ అన్నిరంగాల్లో ముందుకు తీసుకెళ్లి దేశానికే ఆదర్శంగా నిలిపారని, ఈ ఎన్నికల్లో ఆశీర్వదించి విజయం చేకూర్చాలని బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జనగామ మండలం యశ్వంతాపూర్‌లోని ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని బుధవారం ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డితో కలిసి దర్శించుకున్నారు. అమ్మవారి ఆలయంలో ముడుపులు కట్టి పూజలు చేశారు. అనంతరం తరిగొప్పుల మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గంలోని బీడు భూములకు గోదావరి జలాలు తరలించి సస్యశ్యామలం చేశామన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు హ్యాట్రిక్ విజయం చేకూర్చాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

*-జనగామ, నమస్తేతెలంగాణ/తరిగొప్పుల, అక్టోబర్ 18*



యశ్వంతాపూర్‌లోని పోచమ్మ తల్లి ఆలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ శివలింగయ్య

# పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి

- ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలి
- అధికారులు, సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య
- పాలకుర్తి మండలంలోని పోలింగ్ కేంద్రాల పరిశీలన

8

# చాటింపు గొప్పగ.. సభ చప్పగ..

- ములుగు సభలో పసలేకుండా రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ ప్రసంగం
- హిందీలో ఒకటి.. తెలుగులో మరోటి చెప్పడంతో అర్థం కాక సభికుల అయోమయం
- రాహుల్‌గాంధీ మాట్లాడుతుండగానే వెళ్లిపోయిన జనం
- మాజీ ప్రధాని పీవీ పేరును ప్రస్తావించని ప్రియాంక
- ఆమె మాట్లాడుతుండగానే వెళ్లిపోయిన భూపాలపల్లి అభ్యర్థి

7లో



రాహుల్ ప్రసంగిస్తుండగా ఖాళీ అయిన కుర్చీలు, ఫొటోలో రాహుల్ ప్రసంగిస్తున్న చిత్రం